తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

విశ్వంభర, కందుకూర్ : కందుకూరు మండల కేంద్రంలోని సామా నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ , తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి, బంజారా ప్రజలకు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కే దక్కుతుందని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు, బంజారా సమాజం ఎన్నో ఏళ్ళుగా ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వారి ఆత్మగౌరవం, అభివృద్ధి, రాజకీయ ప్రాతినిధ్యం కోసం కేసీఆర్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకుందని. గతంలో ప్రధాన గ్రామాల పరిధిలోని తండాలుగా ఉన్న ప్రాంతాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా తండాల ప్రజలకు స్థానిక పాలనలో ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించారని తెలిపారు,అలాగే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించేలా ప్రకటించడం ద్వారా బంజారా సమాజం ఆరాధ్య దైవంగా భావించే సేవాలాల్ మహారాజ్‌కు సముచిత గౌరవాన్ని కల్పించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు,బంజారా సమాజానికి విద్య, ఉద్యోగాలు, రాజకీయ రంగాల్లో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు 6% శాతం ఉన్న రిజర్వేషన్లను 10% శాతంగా అమలు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని ఆమె అన్నారు,బంజారా సంస్కృతి,సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంతో పాటు హైదరాబాద్‌లోని బంజారా హిల్స్‌లో బంజారా భవన్ నిర్మించి బంజారా సమాజానికి అందించడం ద్వారా వారి ఆత్మగౌరవానికి పెద్దపీట వేశారని తెలిపారు, బంజారా భవన్ కేవలం ఒక భవనం మాత్రమే కాదని, బంజారా సమాజ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆత్మగౌరవ కేంద్రంగా నిలుస్తుందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు, బంజారా ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు,బంజారా సమాజ అభ్యున్నతికి కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆమె అన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం, సంత్ సేవాలాల్ జయంతిని అధికారికంగా ప్రకటించడం, రిజర్వేషన్లు కల్పించడం, బంజారా భవన్ నిర్మించడం వంటి చర్యలు బంజారా సమాజంపై ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఆమె వివరించారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, బంజారా నాయకులు మహేశ్వరం మండల అధ్యక్షుడు రాజు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లచ్చనాయక్, వివిధ గ్రామాల సర్పంచ్లు స్థానిక ప్రజలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

విశ్వంభర , మహాదేవపూర్ :భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ ఔన్నత్యాన్ని కించపరిచేలా దురుద్దేశంతో "కల్పిత నాయకుడు" అనే వివాదాస్పద పుస్తకం రాసిన హమారా ప్రసాద్‌పై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మహదేవపూర్ పోలీస్ స్టేషన్‌లో స్థానిక సబ్ ఇన్‌స్పెక్టర్ కి. నాయకులు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ. దేశానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన అమూల్యమైన సేవలను వక్రీకరిస్తూ, ఎటువంటి ఆధారాలు లేని పచ్చి అబద్ధాలతో, కల్పిత కథనాలతో హమారా ప్రసాద్ పుస్తకాన్ని రచించి సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కుట్ర పన్నుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని, బాబాసాహెబ్‌ను అమితంగా గౌరవించే కోట్లాది ప్రజల, ప్రజాస్వామికవాదుల మనోభావాలను ఈ రాతలు తీవ్రంగా గాయపరిచాయని పేర్కొన్నారు. దీనివల్ల సమాజంలో పరస్పర వైషమ్యాలు పెరిగి, శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.సమాజంలో శాంతికి భంగం కలిగిస్తున్న హమారా ప్రసాద్‌పై తక్షణమే సమగ్ర విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా "కల్పిత నాయకుడు" పుస్తక ముద్రణ, పంపిణీ మరియు విక్రయాలను తక్షణమే నిలిపివేసి, మార్కెట్‌లో ఉన్న ప్రతులను వెంటనే స్వాధీనం చేసుకుని, ఆ పుస్తకాన్ని పూర్తిగా నిషేధించాలని పోలీసు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో ఎఐఎవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లింగాల రామయ్య, మండల అధ్యక్షుడు మేరుగు లక్ష్మణ్, దళిత సంఘ నాయకులు వేమునూరి జక్కయ్య, చింతకుంట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతర కృషి

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

విశ్వంభర, హనుమకొండ:ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆధ్వర్యంలో డీసీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే న్యాయని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజా పాలన దినోత్సవం ప్రాధాన్యతను గుర్తు చేసుకుంటూ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానం రజాకారుల పాలన నుంచి విముక్తి పొంది భారతదేశంలో విలీనమవడానికి ఎందరో మహనీయులు చేసిన త్యాగాలు, పోరాటాలు కీలకమని అన్నారు. నాటి స్వాతంత్ర్య పోరాటం నుంచి హైదరాబాద్ విమోచన ఉద్యమం వరకు ప్రజల హక్కుల కోసం అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో ప్రజాస్వామ్య పద్ధతిలో వేడుకలు జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. చరిత్రను వక్రీకరించి రాజకీయ ప్రయోజనాల కోసం తమ పాత్రను చాటుకునే ప్రయత్నాలు చేయడం సరికాదని ఎమ్మెల్యే అన్నారు. హైదరాబాద్ సంస్థానం విముక్తి కోసం జరిగిన పోరాటంలో కాంగ్రెస్ పార్టీతో పాటు అనేక మంది నాయకులు, ప్రజలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి నేటి వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. చరిత్రను గౌరవిస్తూ, త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా సేవలో ముందుకు సాగాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిసిసి ఉపాధ్యక్షులు ఏనుకొంటి నాగరాజు, కాంగ్రెస్ శ్రేణులు పెరుమండ్ల రామకృష్ణ, వీసం సురేందర్ రెడ్డి, ఎండి అంకుష్, నగర నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగంలో నవ శకానికి నాంది పలికిన టీజీఎస్ ఆర్టీసీ

విశ్వంభర, జియచ్ఎంసి: తెలంగాణ ప్రభుత్వ ప్రగతి ప్రయాణంలో కీలకమైన "వెయ్యి రోజుల ప్రజాపాలన" దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ ఆర్టీసీ బస్ భవన్‌లో టీజీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ �d మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎండీ వై. నాగిరెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రగతి ప్రయాణంలో వెయ్యి రోజుల ప్రజాపాలన పూర్తికావడం శుభపరిణామమని, ఈ కాలంలో రాష్ట్ర రవాణా రంగాన్ని సరికొత్త ఎత్తులకు చేర్చడంలో టీజీఎస్ ఆర్టీసీ సాధించిన అద్భుత విజయాలను పంచుకోవడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. గత వెయ్యి రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగంలో విప్లవాత్మక సంస్కరణలు అమలుచేస్తున్నామని తెలిపారు. ఆర్టీసీని కేవలం ఒక సాధారణ ప్రయాణ సంస్థగానే కాకుండా, పేద మరియు మధ్యతరగతి ప్రజల నిజమైన 'లైఫ్‌లైన్'గా, రాష్ట్ర ప్రజా సంక్షేమ రథంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని స్పష్టం చేశారు.సంస్థను అభివృద్ధి పథంలో నడిపించేందుకు మహిళా సాధికారత, ఉద్యోగుల సంక్షేమం మరియు ఆధునిక ప్రజా రవాణా వ్యవస్థల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నాగిరెడ్డి పేర్కొన్నారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఇప్పటికే 2,932 నూతన బస్సులను కొనుగోలు చేయడంతో పాటు,పర్యావరణహితమైన 1,024 ఎలక్ట్రిక్ బస్సులను విజయవంతంగా ప్రజల అందుబాటులోకి తెచ్చామని వివరించారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ మహానగరంలో రవాణా రద్దీని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా మరో 2,200 ఎలక్ట్రిక్ బస్సులను విడతలవారీగా రోడ్డెక్కించనున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వ 'విజన్ 2047' లక్ష్యాలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణను తమ ప్రధాన బాధ్యతగా స్వీకరించామని, 'గ్రీన్ బస్సుల' సంఖ్యను భారీగా పెంచి కాలుష్య రహిత ప్రజా రవాణా విధానంలో దేశానికే తెలంగాణ ఆర్టీసీని ఆదర్శంగా నిలిపామని ఆయన వ్యాఖ్యానించారు.అంతేకాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి వసతులు, అధునాతన మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని ఎండీ తెలిపారు. ఇందులో భాగంగానే హైటెక్ హంగులతో కూడిన 13 నూతన బస్ స్టేషన్లు మరియు కొత్త బస్ డిపోల నిర్మాణ పనులను వేగవంతం చేశామని వెల్లడించారు.?ప్రజాపాలనలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలుచేస్తున్న 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని, ఇది మహిళల ఆర్థిక పురోభివృద్ధికి, ఆత్మగౌరవానికి మరియు సమగ్ర సాధికారతకు అత్యంత బలమైన పునాదిగా మారిందని నాగిరెడ్డి కొనియాడారు. రాత్రింబవళ్లనే తేడా లేకుండా నిరంతరం శ్రమిస్తూ సంస్థ పురోగతికి మూలస్తంభాలుగా నిలుస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు, అధికారులు మరియు సమస్త సిబ్బంది నిష్కామ సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఆర్టీసీ ప్రగతికి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు నిరంతరం సంపూర్ణ సహకారం అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అందరి సమష్టి కృషి, అంకితభావంతో టీజీఎస్ ఆర్టీసీని భవిష్యత్తులో దేశంలోనే నంబర్-1 ప్రజా రవాణా సంస్థగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో టీజీఎస్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఈడీలు) సీహెచ్. వెంకన్న, ఎం. రాజశేఖర్, ఎఫ్ఏ విజయపుష్ప, సిపిఎం ఉషాదేవి, సీసీఈ కవిత, సిఎమ్ఈజానీరెడ్డి, సిటీఎం శ్రీదేవి,పలువురు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

వైభవంగా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

విశ్వంభకర,పాలకుర్తి : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని పాటిమీద శ్రీమాతా గోవిందమాంబా సమేత వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శ్రీమహా విశ్వకర్మ యజ్ఞ మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ శాశ్వత నిధి నిర్వహణ కమిటీ, మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయ శాశ్వత నిధి నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కల్లూరి నాగేంద్రచారి విశ్వకర్మ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి గణాధిపతి పూజ, పుణ్యాహ వచనం, రుత్విక్ వరణం, దీక్షాధారణ, బ్రహ్మకలశ స్థాపన తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శాస్త్రోక్తంగా యజ్ఞ కార్యక్రమాలువేద పండితుల ఆధ్వర్యంలో గాయత్రీ విశ్వకర్మ, పంచబ్రహ్మ, నవగ్రహ, వాస్తు మండపారాధనలు చేపట్టారు. మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ బ్రహ్మలకు ప్రత్యేక ఉపచారాలు సమర్పించి అగ్ని ప్రతిష్ఠ చేశారు. వేద మంత్రో చ్చారణల నడుమ శ్రీమహా విశ్వకర్మ యజ్ఞం, వీరబ్రహ్మేంద్ర స్వామి మూలమంత్ర హవనం, పంచబ్రహ్మ హవనాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం మహా నివేదన, తీర్థప్రసాద వితరణ, అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలులలితాంబిక వేద విద్యాలయం ప్రధానోపాధ్యాయులు, వేదాగమ, వాస్తు, జ్యోతిష్య పురోహితులు బ్రహ్మశ్రీ ఇటికేల విశ్వప్రకాశాచార్యుల ప్రధాన ఆధ్వర్యంలో యజ్ఞ కార్యక్రమాలు జరిగాయి..ఆయన శిష్యబృందం, ఆలయ అర్చకులు, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షుడు రామగిరి విక్రమ్ శర్మ, పూసాల కరుణాకర్ ఆచార్యులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు కార్యక్రమంలో ఆలయ శాశ్వత నిధి కమిటీ అధ్యక్షుడు కల్లూరి నాగేంద్రచారి, కార్యదర్శి తంగెళ్లపల్లి పూర్ణాచారి, కోశాధికారి అలుగోజు చంద్రశేఖరాచారి, ఉపాధ్యక్షులు బోగోజు సదానందచారి, పబ్బోజు వెంకటాచారి, సహాయ కార్యదర్శులు అబ్బనపూరి పూర్ణాచారి, రాగి శ్రీనివాసచారి, గజ్జెల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.మహిళా ఉత్సవ కమిటీ సభ్యులు ఇటికేల విజయలక్ష్మి, సిరికొండ సరస్వతి, కల్లూరి స్వరూప, కల్లూరి కళావతి, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ఆల్లోజు ఉప్పలచారి, కల్లూరి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు, ఆలయ శాశ్వత నిధి సభ్యులు, వివిధ సంఘాల బాధ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విశ్వకర్మ స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. యజ్ఞ మహోత్సవంతో ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.



ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

విశ్వంభర, మహేశ్వరం : తెలంగాణ చరిత్రలో మరపురాని రోజైన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని రావిరాల గ్రామంలో వేడుకలు అత్యంత వైభవంగా, దేశభక్తి శోభితంగా జరిగాయి, సర్దార్ పటేల్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు సంఘం అధ్యక్షుడు, యువ నాయకుడు పులియోజు వెంకటాచారి అధ్య క్షత వహించారు,ముందుగా పులి యోజు వెంకటాచారి జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించి, జాతీయ గీతాలాపనతో వేడుకల ను ప్రారంభించారు, అనంతరం ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల లు వేసి ఘన నివాళులర్పించారు,ఈ సందర్భంగా పులియోజు వెంకటాచారి మాట్లాడుతూ,1948 సెప్టెంబర్ 17న నిజాం రజాకార్ల నిరంకుశ, నియంత పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి లభించింది, సర్దార్ వల్లభభాయ్ పటేల్ చొరవతో, భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం అయ్యింది, ఎంతో మంది అమరవీరుల త్యాగ ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యం,వారి త్యాగాలను స్మరించుకోవడం, యువతలో జాతీయ భావాన్ని, దేశభక్తిని నింపడం మనందరి బాధ్యత,దేశ సమగ్రతను, ఐక్యతనుకాపాడుకోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు ఎరుకల శివకుమార్, బోద యాదగిరి రెడ్డి, రాగనమోని మహిందర్ బీజేపీ జిల్లా నాయకులు తలారి శ్రీనివాస్, లింగం నరసింహ తో పాటు సంఘం సభ్యులు,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ యువజన సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బీసీల హక్కుల కోసం ఉద్యమాన్ని విస్తృతం చేయాలి

విశ్వంభర, హిమాయత్‌నగర్ :బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా సంఘ నిర్మాణాన్ని విస్తరిస్తున్నట్లు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకుడు కలవేణి శంకర్ తెలిపారు. జిల్లాలు, నియోజక వర్గాలు, మండలాల స్థాయిలో సంఘాన్ని బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. హైదరాబాద్హిమాయత్‌నగర్‌లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీ జనగణన, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, బీసీ సబ్‌ప్లాన్ సాధన కోసం ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ విద్యార్థులు, యువత, మహిళలు సహా అన్ని వర్గాలకు అండగా నిలిచేందుకు గ్రామస్థాయి నుంచి సభ్యత్వాన్ని విస్తరించాలని పిలుపునిచ్చారు.రాజకీయ ప్రయోజనాల కోసం బీసీ సంఘాలను ఉపయోగించుకునే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు భవిష్యత్ కార్యాచరణను వివరించారు.సమావేశంలో నేదునూరి రాజమౌళి, సీహెచ్ దశరథ, పల్నాటి యాదయ్య, చింతకింది కుమారస్వామి, ఎల్. శ్రవణ్‌కుమార్, ఏషాల అశోక్, వనం సత్యనారాయణ, ప్రమీల, అంబటి బాపురాజు, కృష్ణ, చిలకరాజు శ్రీను, జె. లక్ష్మి, మహాలక్ష్మి, నరసమ్మ, మనోజ్‌చారి, రమేష్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాల వేసిన దత్తాత్రేయ

విశ్వంభర, జియచ్ఎంసి: హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా, 2026 సెప్టెంబర్ 17న, హైదరాబాద్ నాంపల్లిలోని తెలంగాణ శాసనసభ సమీపంలో ఉన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ బొగ్గు, గనుల శాఖ గౌరవ మంత్రి జి. కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు, ఎమ్మెల్సీ మల్కా కొమ్రయ్య, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రేమ్‌సింగ్ రాథోర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. గౌతమ్ రావు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశ్వంభర,సూర్యాపేట: కోదాడ నియోజకవర్గంలో ఎన్నడు జరగని రీతిలో గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి మరియు గౌరవ కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి సహకారంతో నిరుద్యోగులకు ఉపాధి మార్గం చూపించాలనే లక్ష్యంతో ఈనెల 19వ తారీఖున కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి స్కూల్ ఆవరణ నందు 300 పైగా ప్రముఖ ప్రైవేట్ కంపెనీలలో కోదాడ మరియు చుట్టుపక్కల నియోజకవర్గాల నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతున్నది ఇట్టి జాబ్ మేళాలో పాల్గొనవలసిన వారు ముందుగా ఎశీఋఎ-ఎవఋఋయశీఎవఋఖ. జశీఎ లో రిజిస్టర్ చేసుకొని శనివారం నాడు 19వ తారీఖున కోదాడ పట్టణం నందు సిసి రెడ్డి కాన్వెంట్ స్కూల్ నందు ఇంటర్వ్యూలకు నేరుగా హాజరై మీ విద్యార్హతకు సంబంధించిన ఉద్యోగ ఉపాధిని పొందుకోవాల్సిందిగా కోరుతున్నాను ఇట్టి గొప్ప అవకాశాన్ని మన ప్రియతమ నాయకులు నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి మరియు కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత అమ్మ ఉత్తం పద్మావతి సహకారంతో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించడం జరుగుతుంది కనుక నిరుద్యోగులందరూ ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని మీ యొక్క జీవితాలలో వెలుగులు నింపుకోవాల్సిందిగా మనవిని చేస్తున్నానన్నారు.

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌కు గౌతమ్‌రావు స్వాగతం

విశ్వంభర, సికింద్రాబాద్ :హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌కు తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతమ్‌రావు స్వాగతం పలికారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 విమోచన కాదు.. విలీనం కాదు..

విశ్వంభర, మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా పార్టీ కార్యాలయం బట్టు అంజయ్య భవనం లో ఏర్పాటుచేసిన సెప్టెంబర్ 17 విమోచనము ,కాదు విలీనం కాదు, ఇది ముమ్మాటికి విద్రోహ దినం సదస్సు అనే అంశం పై ఏర్పాటు చేశారు . ఈ సదసు కి పార్టీ జిల్లా నాయకులు సూర్యం అధ్యక్షతన వహించారు . ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి మండల వెంకన్న సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ ముమ్మాటికీ విద్రోహమే , సెప్టెంబర్ 17 విమోచన కాదు , విముక్తి కాదు , విలీనము కాదు , ముమ్మాటికి విద్రోహ దినమే నని అన్నారు . సెప్టెంబర్ 17కు సంబంధించిన చారిత్రక పరిణామాలను ప్రజలు వాస్తవిక దృక్పథంతో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలచరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించకుండా, అప్పటి సామాజిక, రాజకీయ పరిణామాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు .అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను, రైతాంగ ఉద్యమాల పాత్రను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పోరాటాల చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను వ్యతిరేకించాలని, చారిత్రక వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయకులు సెప్టెంబర్ 17 చారిత్రక నేపథ్యంపై తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ, ప్రజా ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేసి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు.ఈ సదస్సులో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ సత్యనారాయణ గుజ్జు దేవేందర్ నాయకులు పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ హాలావత్ లింగన్న , ఎస్. పుల్లయ్య ,శ్రీశైలం, జి. సక్రు ,ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, పర్వత కోటేశ్ , శివారపు శ్రీధర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, సామ పాపయ్య ,బట్టు చైతన్య, పిఓడబ్ల్యు నాయకులు ఊకె పద్మ ,గుజ్జు కృష్ణవేణి , తదితరులతో పాటు 100 మంది పాల్గొన్నారు .